


శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు 7

## పాల్వంచ వాగును పరిశీలించిన కేటీఆర్



పాల్వంచ ఆగస్టు 28. (ప్రజాజ్యోతి) పాల్వంచ మండల కేంద్రంలోని గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్లలోని నర్మల వరద ప్రాంతాలను సందర్శించిన తర్వాత కామారెడ్డి వెళ్లేందుకు మాచరెడ్డి మండలానికి చేరుకున్నారు. పాల్వంచ వాగు పరిసరాల్లో వరద పరిస్థితి ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి కామారెడ్డికి రాకపోకలు నిలిచిపోవడంతో ఆయన కామారెడ్డి ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు.

# బీభత్సం







**కామారెడ్డి జిల్లా ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా వరద బీభత్సాన్ని చవిచూసిందని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో చక్కగా పనిచేసిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి సీతక్క అన్నారు.**

### క్లిష్ట పరిస్థితుల్లో చక్కగా పనిచేసిన జిల్లా యంత్రాంగం
### మంత్రి సీతక్క
### కామారెడ్డి వరద పరిస్థితిపై సమీక్ష
### జిల్లా యంత్రాంగానికి మార్గనిర్దేశం

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, స్పెషల్ ఆఫీసర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఫైర్ అదనపు డీజీ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్రతో పాటు అనేకమంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేశారని, క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఏర్పడిన భయంకర వరద పరిస్థితులను ఎదుర్కొని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగారని పేర్కొన్నారు. హాస్టల్లో చిక్కుకున్న 300 మంది విద్యార్థులను రక్షించడం, పోచారం డ్యామ్ కింద మునిగిపోయిన 14 గ్రామాల ప్రజలను రాత్రికి రాత్రే పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు అధికారుల కృషి, సమన్వయానికి నిదర్శనమని మంత్రి అభినందించారు.

కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఒకరు గల్లంతైనట్టు సమాచారం అందిందని తెలిపారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి స్వయంగా రివ్యూ చేయలేకపోయారని మంత్రి సీతక్క వివరించారు. రోడ్లు, చెరువుల కట్టలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలకు తెలియజేయాలని, ప్రమాదకర రహదారులపై పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ పనులు వేగవంతం చేసి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, ఇండ్లలోకి చేరిన నీటిని తొలగించి శుభ్రపరచాలని ఆదేశించారు. వరద ప్రభావంతో ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వ్యవసాయ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని సూచించారు. మండల స్థాయికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందించాలని, వాగులు, చెరువుల కింద ఉన్న గ్రామాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పని చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# పోచారం ది గ్రేట్



### భారీ వరదలను తట్టుకోని నిలబడ్డ ప్రాజెక్ట్
### -38 సంవత్సరాల తర్వాత భారీ వరద
### - చుట్టు పక్కల గ్రామాలకు హెచ్చరికలు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు28(ప్రజాజ్యోతి): అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న అతి భారీ వర్షాలకు భారీ వరదకు పోచారం జలాశయం గురైందని డిఈ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు.ఈ జలాశయంను 103 సంవత్సరాల క్రితం నిజాం ప్రభువు కట్టించగా ఇప్పటివరకు ఇంతటి భారీ వరద జలాశయంకు రాలేదన్నారు.గతంలో 1987వ సంవత్సరంలో 1,27,000 క్యూసెక్కుల వరద నీటి తాకిడికి తట్టుకుని నిలిచిందని తెలిపారు.బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు 1,82,000 క్యూసెక్కుల వరద నీరు జలాశయం పైనుంచి సుమారు 8 అడుగుల మేర ఎత్తులో వరద నీరు ప్రవహించడంతో జలాశయం ప్రక్కన గల కరకట్ట కోతకు గురై అగాధం ఏర్పడి జలాశయంకు ప్రమాద ఘంటికలు నెలకొందన్నారు.గత 38 సంవత్సరాల క్రితం మాదిరిగా ప్రాజెక్ట్ పొంగి పొర్లింది. ప్రభుత్వం జలాశయంకు గండి పడే అవకాశం ఉందని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించడంతో ప్రజలు భయాందోళనకు గురై చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు బుధవారం రాత్రి మండల కేంద్రానికి వచ్చి నల్ల పోచమ్మ ఆలయంలో గడిపారు.గురువారం ఉదయం వరద నీరు తగ్గడంతో మండల ప్రజలు,అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రాజెక్ట్ వద్ద పై నిర్మించిన హైలెవెల్ వంతెన పైనుంచి సుమారు రెండు లక్షల క్యూసెక్కుల వరద ప్రవహించడంతో రోడ్డు కోతకు గురై పూర్తిగా ధ్వసం అయిందని దింతో బోధన్ -మెదక్ -హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఇంతటి భారీ వరదను తట్టుకొని జలాశయం నిలబడడం ఆనాటి ఇంజనీరింగ్ ప్రతిభనే అని మండల ప్రజలు వర్ణిస్తున్నారు.గత రెండు రోజులుగాకురుసస్తున్న భారీ వర్షానికి మండలంలో వేల ఎకరాల వరి పంట నీటి మునిగింది అలాగే గ్రామాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి.దింతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.



## జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా, రవీందర్ నాయక్**

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులు మరియు ఆరోగ్య శాఖ సంసిద్ధత ఏర్పాట్లను సమీక్షించడానికి గురువారం రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా.రవీందర్ నాయక్ మరియు తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ కామారెడ్డి లో పర్యటించారు.. ఇట్టి పర్యటన లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో గల అత్యవసర వైద్య సేవల సదుపాయాల గురించి ఆరా తీశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి మరియు ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు ప్రతి మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రతి రోజు నిర్వహించాలి. మరియు ఇట్టి ఆరోగ్య శిబిరాల నివేదికలు రోజు వారీగా ఉన్నతాధికారులకు సమర్పించాలని సూచించారు. హౌసింగ్ బోర్డు కాలనీ, సత్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించి పరిశీలించి మందుల కొరత ఇతర మౌలిక అవసరాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఆదేశించారు.అధిక వర్షాల వల్ల ఏర్పడే సమస్యల వలన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన అత్యవసర సేవలు , ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శకాధికారి డా.చంద్రశేఖర్ , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షంలో 108 సిబ్బంది సాహసం

రాజంపేట ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దుర్గం భవితకు గురువారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం



అందించారు. అదే సమయంలో మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండాపూర్%-%అర్గొండ మధ్యలో వాగు పొంగిపొర్లుతూ ఉండటంతో అంబులెన్స్ చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా సరే అర్గొండ గ్రామస్తుల సహకారంతో వాగును దాటించి గర్భిణీని అంబులెన్స్‌లో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ధైర్యసాహసాలతో సేవలందించిన 108 సిబ్బంది పైలెట్ ప్రశాంత్, ఈఎంటి నరేందర్‌ను కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భారీ వర్షాల వల్ల దారులు మూసుకుపోయినా రిస్క్ తీసుకొని ప్రజలకు సేవలందిస్తున్న 108 సిబ్బంది త్యాగం ప్రశంసనీయం అని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## రంగంలోకి ఎస్‌డిఆర్ఎఫ్ బృందం



రాజంపేట ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలో కొనసాగుతున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద సాయ చర్యల్లో పాల్గొనడానికి 21 మంది సభ్యులతో కూడిన ఎస్‌డిఆర్ఎఫ్ బృందం గురువారం రాజంపేట మండల కేంద్రానికి చేరుకుంది. బృందం ఎల్లారెడ్డిపల్లి, నడిమి తండా, ఎల్లాపూర్ తండా వంటి వరద ప్రభావిత గ్రామాలకు బయలుదేరి సహాయక చర్యల్లో పాల్గొంటోంది. తహసీల్దార్ జానకి, ఎంపీడీవో బాలకృష్ణ ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను సమీక్షిస్తూ, బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామాల్లో పర్యటించి ముంపునకు గురైన బ్రిడ్జిలను పరిశీలించారు. గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ పాఠశాల భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసి, వరద ప్రభావిత కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## శ్రీ ఖండేరాయ మహాదేవుని పాటల సిడి ఆవిష్కరణ



సదాశివనగర్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని శ్రీ ఖ%శీ%డరాయ మహాదేవుని పాటల సిడిని ఆవిష్కరించారు. రెండు పాటలు మొగుళ్ల నరేష్ గౌడ్ పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ గుడ్ల శ్రీకాంత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ కాట్మండి ప్రభాకర్ రావు, విడిసి వైస్ చైర్మన్ మానంజి చిన్న వీరన్న, వాగుమరి రమేష్, గోగునూరు బాలయ్య, వెంకటరావు, వాగుమరి రాజేందర్, భాను పంతులు, నరేష్, నర్సింలు నారాయణ, చక్రం, సత్యనారాయణ, అరిగే స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అన్నారం వంతెనను పరిశీలించిన ఎంపీడీవో



రాజంపేట ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని అన్నారం గ్రామ వంతెనను ఎంపీడీవో బాలకిషన్ గురువారం పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వంతెన పక్క భాగం ధ్వంసమై, అర్గొండ తాండా%-%అన్నారం గ్రామాల ప్రజలకు రాకపోకలు తీవ్రంగా ఇబ్బందికరంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో చేరుకుని పరిస్థితిని పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీలైనంత త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## సురక్షిత ప్రాంతానికి తరలింపు




గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అతలాకుతలం అవుతోంది. రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి పెద్దవాగు ఉధృతి అంతకంతకు పెరుగుతూ ప్రమాదకర స్థితికి చేరింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, చెరువులు పొంగిపొర్లి పెద్దవాగులో నీటి ప్రవాహం మరింత ఉధృతమైంది.ఈ క్రమంలో గాంధారి చెరువు కట్ట కిందనున్న కాలనీలో వరద నీరు పెరగడంతో స్థానికుడు తాటి నారాయణ కుటుంబం నీట మునిగిన ఇళ్లలో చిక్కుకుపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జెసిబి సహాయంతో ఆ కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు.అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్నవారు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశరు

## ఆటో బోల్తా పడి ఒకరి మృతి

సదాశివనగర్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం దగ్గి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దెగుల్వాడి యేశప్ప(56) ఆటో బోల్తా పడి మృతి చెందాడు. దగ్గి స్టేజి నుండి యాచారం ప్రయాణికులను దింపి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో బోల్తా కొట్టి అతని మీద పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## ప్రజలు ప్రమత్తంగా ఉండాలి

బాన్స్ వాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 28. బాన్సువాడ మండల్ లోని తాడ్కోల్ బోడిమీ మధ్య రోడ్డుపై వాగు భారీ వర్షాల కారణంగా వరద ఉద్ధృతి పెరిగింది. రోడ్డుపై నీరు ప్రవహిస్తుండడంతో వాహనాలు, ప్రజలు ఎవ్వరూ దాటకూడదని, పోలీసులకు అధికారులకు సహకరించాలని బిజెపి కార్యకర్తలు ప్రజలకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ పైడిమల్ లక్ష్మీనారాయణ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, మహేష్ గౌడ్, చిరంజీవి శంకర్, సాయి రెడ్డి తదితరులు పాల్గొని ప్రజలు కు జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా ఆపదలు ఎదురైతే వెంటనే తమకు తెలియజేయాలని వారు పేర్కొన్నారు.



## వణికిస్తున్న వానలు

భిక్కనూరు ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) భిక్కనూరు పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి రెండు ఇండ్లు కూలిపోగా, కాచాపూర్ లో ఒక ఇల్లు, బస్వాపూర్ లో ఒక ఇల్లు కూలిపోయాయి. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మండలంలోని గిద్ద హరిజనవాడలో భారీ వర్షానికి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోయింది.ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి పర్యవేక్షించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేలు చెల్లించాలి

సదాశివనగర్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని మల్లుపేట వివిధ గ్రామాల రైతుల పంట పొలాలను సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు, గాంధారి బారాస అధ్యక్షుడు శివాజీ రావు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లా రైతాంగం అతలాకుతలమైంది. మునుపెన్నడూ లేని విధంగా అతివృష్టి, కుంభవృష్టి వర్షం వల్ల చెరువులు కుంటలు పొంగిపొర్లి వేలాది ఎకరాలలో వరి పంట నీట మునిగింది. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 40,000 రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని, పాక్షికంగా ఇల్లు దెబ్బతిన్న వారికి తాత్కాలికంగా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కిష్టయ్య, గంగారెడ్డి, నరసయ్య, హరీష్, గోవర్ధన్, లింగం కుండల నరసయ్య లక్ష్మీనారాయణ, ఆశయ్య హనుమాన్లు సాయిలు పాల్గొన్నారు.

## రాజంపేటలో వరద బీభత్సం



### చెరువు కట్ట తెగిపోవడంతో యువ డాక్టర్ మృతి

రాజంపేట ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా దేవుని చెరువు కట్ట తెగిపోయి వరదనీరు బీసీ కాలనీని ముంచెత్తింది. ఈ వరద ప్రవాహానికి గోడ కూలిపోవడంతో పల్లె దవాఖానలో పనిచేస్తున్న డాక్టర్ ఇప్పకాయల వినయ్‌కుమార్ (35) దుర్మరణం చెందారు. అకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ విషాదకర ఘటనతో రాజంపేట గ్రామంలో శోకసంద్రం అలుముకుంది.

## కామారెడ్డి జిల్లాలో అకాల వర్షం

కామారెడ్డి రూరల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి ఉదయం నుండి కురిసిన వర్షాలకు చిన్న మల్లారెడ్డి గ్రామంలోని చెరువులో ముగ్గురు చిక్కుకోగా ఎన్డీఆర్ఎఫ్ టీం సహకారంతో అర్ధరాత్రి చెరువు నుండి బోట్లు బయటకి తీసుకురావడం జరిగింది కామారెడ్డి బైపాస్ లో వ్యాసం పల్లి హైవే బ్రిడ్జిపై అర్ధరాత్రి కోలడం జరిగింది. కావున కామారెడ్డి నుండి హైదరాబాదుకు రాకపోకలు నిలిపివేశారు కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలలో అకాల వర్షానికి రాకపోకలు అంతరాయానికి గురిచేశాయి జిల్లాల భారీ వర్షం ఆందోళన కారణ పరిస్థితి సృష్టించింది జిల్లా చరిత్రలోనే అత్యధిక వర్షపాతం గురువారం రోజు కురిసింది అధికారులు విశ్లేషిస్తున్నారు భారీ వర్షం జిల్లాను అతని చేసింది జిల్లాలో బుధవారం రాత్రి మొదలైన వారు గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది ఇంతటి భారీ వర్షం ఎప్పుడు చూడలేని పనులు పేర్కొన్నారు జిల్లాలో వరద వండించి ప్రజలు అయ్యారు మొత్తం రమణ వ్యవస్థ స్తంభించింది ప్రజలు రాకపోకలకు చివరి అంతరాయం ఏర్పడింది కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గర్గుల్ తిమ్మక్ పల్లి లింగయ్య పల్లి పాత రాజంపేట చాలా పంట నష్టం జరిగింది రోడ్లు కుంటలు చెరువు తెగి గందరకోలానికి దారి సాయి గ్రామ ప్రజలు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు






# నీట మునిగిన అనేక ప్రాంతాలు



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 28. బాన్సువాడ పట్టణంలో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు నీట మునిగి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు రహదారులపై చేరి రాకపోకలకు అంతరాయం కలిగించడంతో పాటు, కాలనీల్లో నిలిచిపోయి ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పట్టణంలోని పలు ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మున్సిపల్ ఇంజనీర్లు పలువురు స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాన రహదారి వద్ద సమస్యలు

మొదటగా పట్టణ ప్రధాన రహదారిపై ఉన్న ఎస్‌బీఐ సమీపం, హొండా షోరూమ్ పరిసరాలు పరిశీలించారు. అక్కడ రహదారిపై వర్షపు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గుర్తించారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిని పిలిచి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా వెంటనే పంపింగ్ మిషన్లు, డ్రైనేజీ మార్గాలను ఉపయోగించి నీటిని తొలగించాలి. శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి అని ఆయన స్పష్టం అన్నారు

కాలనీల పర్యటన

తరువాత ఆయన సాయి కృపా నగర్‌లో పర్యటించారు. అక్కడ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. రహదారులు దెబ్బతినడం, కాలువలు మూసుకుపోవడం, వర్షపు నీరు ఇళ్లలోకి చేరడం వంటి సమస్యలను ప్రజలు వివరించారు. కాసుల బాలరాజు వారికి హామీ ఇస్తూ ప్రజల ఇబ్బందులు తగ్గించడం మాకు ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం. తక్షణ చర్యలతో పాటు, కాలనీలకు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం అని భరోసా ఇచ్చారు.

కల్కి చెరువు పరిశీలన

తదుపరి ఆయన కల్కి చెరువును పరిశీలించారు. వరుణుని విరజిమ్మిన వర్షాలతో చెరువు నిండిపోవడం, ప్రవాహం పెరగడం గమనించిన ఆయన, చెరువు సురక్షితంగా ఉండేలా మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేశారు. చెరువులోని నీటి ప్రవాహం నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు సమాచారం ఇవ్వాలి అని సూచించారు.

అధికారులకు సూచనలు

పర్యటన అనంతరం అధికారులతో సమావేశమై, సమస్యలపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. ఎక్కడైనా నీరు నిలిచిపోతే ఆలస్యం చేయకుండా తొలగించాలి అని ఆయన మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలకు హామీ

తదుపరి కాసుల బాలరాజు మీడియాతో మాట్లాడుతూ "బాన్సువాడ పట్టణ ప్రజలు వర్షాల కారణంగా ఇబ్బందులు పడకూడదు. ఈ కష్టకాలంలో మున్సిపల్ యంత్రాంగం అఖండ శక్తితో పని చేస్తుంది. తక్షణ సమస్యలు పరిష్కరించడమే కాకుండా, శాశ్వతంగా వర్షాల సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాం" అని ఆయన అన్నారు.

## ఎన్నడూ లేని విధంగా వర్షాలు



రాజంపేట ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) రాజంపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అతలాకుతలం అవుతోంది. వాగులు, చెరువులు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రాజంపేట%–%కామారెడ్డి రహదారి పక్కనున్న పెద్దవాగు ఉధృతి ప్రమాదకర స్థాయికి చేరింది. చెరువు కట్ట కింద ఉన్న కాలనీలో నీరు చేరి తాటి కుటుంబం చిక్కుకుపోయింది. వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జెసిబి సహాయంతో వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాలో క్లౌడ్ బరస్ట్ కారణంగా గత 24 గంటల్లో ఆర్గొండలో 43 సెం.మీ., రాజంపేటలో 33 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఎల్లారెడ్డిపల్లి సమీపంలోని మూడు గిరిజన తండాలు వరద నీటిలో మునిగాయి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి.



## శిథిలావస్థలో ఉన్న ఇండ్లను సందర్శించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

కామారెడ్డి రూరల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి కామరెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఇండ్లను సందర్శించడం జరిగింది భారీ వర్షాలు కురుస్తున్న గ్రామంలో భారీ వర్షాలు కురుస్తున్న వేల శిథిలవస్తులు ఉన్న ఇండ్లను సందర్శించి వారికి జాగ్రత్తగా ఉండాలని మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు డీకే స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కనుకంటూ చిన్న సాయిలు దుబ్బక నరసింహులు దుబ్బాక పోచయ్య కొత్త శేఖర్ కడారి మైపాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## కోతకు గురైన రోడ్లు

ఎల్లారెడ్డి ఆగస్టు–28(ప్రజా జ్యోతి) గత రెండు రోజులుగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల్ గేటు వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జితో రోడ్డు అదేవిధంగా వడ్డే గుడిసె వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధాన రహదారి భారీ వర్షంతో కొట్టుకుపోయింది. మండలంలోని లక్ష్మాపూర్ కొట్టాల్ మధ్య ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయింది. మండలంలోని హాజీపూర్ తండా, తిమ్మాపూర్ చెరువుల్లో నీరంతా ఒక్కసారిగా పొంగి బోర్లడంతో తిమ్మాపూర్ చెరువు కట్ట తెగిపోయింది, హాజీపూర్ తండా చెరువు కట్ట కూడా తెగిపోయింది. దీంతో చెరువు అంత ఖాళీ అయిపోయాయి. ఎల్లారెడ్డి మండల కేంద్రం నుంచి కామారెడ్డి లింగంపేట్ తదితర గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

# ముంపు ప్రాంతాలలో పర్యటించిన జుక్కల్ ఎమ్మెల్యే

నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 28 ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ నుండి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుండడంతో అధికారులు ప్రాజెక్టు 27 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రాజెక్టును పరిశీలించి పరిశీలించారు. ప్రాజెక్టు భారీగా పడతా వస్తున్న క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం నియోజకవర్గంలోని ముంపు ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. నిజాంసాగర్ మండలంలోని బొగ్గు గుడిసె గ్రామంలో పర్యటించి అక్కడి పరిస్థితిని పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేశారు. ముంపుకు గురయ్యే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. మహమ్మద్ నగర్ మండలంలోని తున్కిపల్లి గ్రామం రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చుట్టు ముట్టిన నీటితో ముంపునకు గురైంది. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దృష్టికి తీసుకెళ్లగానే, ఎమ్మెల్యే గ్రామ ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. రోడ్లు దెబ్బతిన్నా, నీటి ప్రవాహంతో రాకపోకలు నిలిచినా, వర్షం కురుస్తున్నా



పట్టించుకోకుండా, స్వంత కారుని వదిలి, సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాక్టర్‌లో సహసోపేతంగా ప్రయాణించి గ్రామంలోకి చేరుకొని ఎమ్మెల్యే ప్రజల దగ్గరికి వెళ్లి వారి పరిస్థితి తెలుసుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. వెంటనే గ్రామంలో పోలీసు, ఆరోగ్య, రెవెన్యూ అధికారులను అందుబాటులో ఉంచి, అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు.

వరదల సమయంలో ప్రజల రక్షణ కోసం తక్షణమే స్పందించి, స్వయంగా తానే ముందుకు వచ్చి క్షేత్ర స్థాయిలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ఎల్లారెడ్డి ఆగస్టు- 28(ప్రజా జ్యోతి) గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్లారెడ్డి పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దింతో పట్టణంలో ప్రజలతో పాటు వివిధ హాస్టల్స్ లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు నానా కష్టాలు ఎదుర్కొన్నారు. గురుకుల మైనారిటీ పాఠశాలల్లో సుమారు 600 మంది విద్యార్థులు కరెంట్ నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్యాంక్ ల్లో నీరు నిలిచిపోవడంతో రెండు హాస్టల్స్ లో ఉన్న విద్యార్థుల పరిస్థితి దారుణంగా తయారైంది. గురువారం ఉదయం వరకు కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం కూడా నీళ్ళు లేని పరిస్థితి. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నునుకొండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ 2వ వార్డ్ కౌన్సిలర్ భర్త మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్ సమాచారం అందించడంతో విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ సిబ్బంది మరోమారు ట్రాన్స్కో లైన్మెన్ శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్తు పునరుద్ధరణలో నిమగ్నమయ్యారు. అంతకుముందే విద్యార్థుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి వెళ్లడంతో సిబ్బంది ముందుకు వచ్చి పునరుద్ధరణ చర్యలలో పాల్గొన్నారు. వర్షంలో సైతం దారి పొడవునా ఉన్న పరిస్థితులను గమనించి జెసిబి సహాయముతో చెట్లను తొలగించి సరఫరాకు ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో విద్యుత్తు పునరుద్ధరించడం జరిగింది. దాదాపు 600 మంది ఉన్న హాస్టళ్లను విద్యుత్ సరఫరాలను పునరుద్ధరించి వారికి ఇబ్బందులు లేకుండా చేసిన. ఎమ్మెల్యే మదన్మోహన్ విద్యుత్ సిబ్బంది ఏ.ఈ వెంకటస్వామి, లైన్మెన్ శశాంత్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ ఎల్ఎండి గౌస్ కాంట్రాక్టర్ రమణ సిఎల్ ప్రేమ్ కుమార్ విద్యుత్ సిబ్బంది ఎల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, పట్టణ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## కుటుంబ కలహాలతో కాలువలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

నాగిరెడ్డిపేట్,ఆగష్టు28(ప్రజాజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వృద్ధురాలు కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగిరెడ్డిపేట మండలంలో జలాల్ పూర్ గ్రామంలో చోటు చేసుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జలాల్ పూర్ గ్రామానికి చెందిన గూల కిష్టవ్వ(65) తన ఇంట్లో మనుమలు అల్లరి చేస్తున్నారని,వారిని తిట్టగా కిష్టవ్వ కుమారుడు నర్సింలు పిల్లల్ని ఎందుకు తిట్టావని అడగడంతో వారి మధ్య గొడవ జరిగిందని,దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన కిష్టవ్వ ఎవరికి చెప్పకుండా సోమవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది.గురువారం గ్రామానికి సమీపంలోని కాలువలో కిష్టవ్వ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కుటుంభ సభ్యులకు సమాచారం అందించారని,గొడవ కారణంగా మనస్థాపానికి గురై కాలువలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిందని,కుమారుడు నర్సింలు ఫిర్యాదులో పేర్కొన్నారు.కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





## వర్ష ప్రభావిత కుటుంబాలకు పునరావాసం

రాజంపేట ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో రాజంపేట మండల కేంద్రంలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను అధికారులు సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఈ క్రమంలో ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు భోజనం సహా అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని ఎంపీడీవో బాలకిషన్, తెలిపారు. ఇప్పటివరకు 15 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఆయన వెల్లడించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సహకారంతో రక్షణ చర్యలు చేపట్టగా, తహసీల్దార్ జానకి, కార్యదర్శి అశోక్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తహసీల్దార్ పర్యవేక్షణలో రక్షణ చర్యలు

గాంధారి ఆగష్టు 28 (ప్రజాజ్యోతి) గాంధారి మండలం లోని సర్వపూర్ వాగు వద్ద చిక్కుకుపోయిన ఆర్టీసీ బస్సులో ఉన్న ఐదుగురు ప్రయాణికులు, డ్రైవర్, కండక్టర్‌ను ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకురావడంలో సఫలమైంది. ఈ విషయాన్ని తహసీల్దార్ రేణుకా చౌహాన్ వెల్లడించారు.ఆమె మాట్లాడుతూ ప్రయాణికులందరికీ ఎటువంటి ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు తీసుకున్నాం. సర్వపూర్‌లో గల ఒక ప్రైవేట్ పాఠశాలలో వారికి తాత్కాలిక వసతి ఏర్పాటు చేశాం” అని తెలిపారు.అదే విధంగా, వాగు వద్ద మరిన్ని వాహనాలు చిక్కుకోకుండా ట్రాక్టర్ సాయంతో బారికేడ్ ఏర్పాటు చేసినట్టు కూడా తహసీల్దార్ వివరించరు

## మంజీరా ప్రవాహం పరిశీలన

బాన్స్ వాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 28. గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బాన్సువాడ నియోజకవర్గంలో బీర్కూర్, పోతంగల్ మండల కేంద్రాలలో బ్రిడ్జిల వద్ద మంజీరా నది ప్రవాహాన్ని పరిశీలించారు రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో పోతంగల్ మండలంలోని ముంపు ప్రాంతాలను భాస్కర్ రెడ్డి పరిశీలించారు. పోతంగల్ మండలం సుంకిని గ్రామంలో గ్రామానికి ఆనుకుని పారుతున్న మంజీరా నది ప్రవాహాన్ని పరిశీలించిన ఆయన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు రెండు రోజులుగా బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తనకు కానీ స్థానిక నాయకులకు, అధికారులకు,పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద పెరుగుతున్నందున మంజీరా నదిలో నీటిని విడుదల చేస్తున్నారని మంజీరా నది ఉధృతి మరింత పెరుగనుందని ప్రజలకు తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంజీరా నది ఉధృతి తగ్గేవరకు ప్రజలు అటువైపు వెళ్ళొద్దని రైతులు పొలాలకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు పార్టీ కార్యకర్తలు అండగా ఉండాలని సమస్య ఉన్నవారికి భరోసా కల్పించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.



# ముంపు గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పిన సబ్ కలెక్టర్

నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 28 నిజాంసాగర్ మండలంలోని ముంపు గ్రామమైన మర్పల్లి గ్రామాన్ని పునరావసకేంద్రానికి అధికారులు తరలించారు. గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బాధితులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను, అకాడమిడేషన్, భోజన వసతులను ఆమె పరిశీలించారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. వరద ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి అన్న విధాల సహాయం అందేలా చర్యలుతీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి బిక్షపతి, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ పాల్గొన్నారు.





## చెరువులు కుంటలను పరిశీలించిన తహసిల్దార్

రామారెడ్డి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షానికి చెరువులు కుంటలు నిండుకుండల ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్ని చెరువులు ప్రమాదం పొంచి ఉన్న సందర్భంగామండల తాసిల్దార్ ఉమలత, రవికాంత్, తదితరులు పర్యవేక్షించి. తగు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాలు ఎవరైనా ఉన్నట్లయితే వారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండలో ఉండకుండా ప్రభుత్వం కల్పించిన వసతి గృహాలలో ఆశ్రయం పొందాలని, అదేవిధంగా వరద వర్దవృద్దికి మండల కేంద్రంలో చాలా రకాల పంటలు దెబ్బతిన్నాయి. అదేవిధంగా రానున్న రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## ఉద్ధృతం దాల్చిన పాల్వంచ వాగు

పాల్వంచ ఆగస్టు 28. (ప్రజాజ్యోతి) పాల్వంచ మండల కేంద్రంలోని వాగు రెండు రోజులుగా ఎన్నడూ లేనంతగా కురుస్తున్న వర్షం కు గాను బ్రిడ్జి పై నుండి ప్రమాదకరంగా ప్రవహించడంతో రైతులు ప్రజలు ఆందోళన చెందారు. గురువారం కాస్త ఉధృతం తగ్గడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరియు కామారెడ్డి రహదారి కి రెండు రోజులు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు వద్ద మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలను కట్టడి చేయడంలో నిమగ్నమయ్యారు.

## బాధితున్ని రక్షించిన రెస్క్యూటీమ్

**ఎస్సై లావణ్య**

రామారెడ్డి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో వరద వృద్ధి పెరగడంతో ప్రయాణోదకుడు రెడ్డి పేట గ్రామానికి చెందిన రాజు గత బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో బైక్ పై అదుపుతప్పి రామారెడ్డి గొల్లపల్లి సమీపంలో ఉన్న వాగు దాటుతుండగా అదుపుతప్పి ప్రవాహానికి కొట్టుకుపోవడం జరిగింది. అతను కొంత దూరంలో చెట్టును పట్టుకోవడానికి గమనించి అతని ఆచూకీ కనుకొని రెస్క్యూటీం, పోలీస్ సిబ్బంది. సహాయకులు రాత్రి 11 గంటల నుండి మూడు గంటల వరకు ఆచూకీ కనుక్కొని సురక్షితంగా రక్షించడం జరిగిందని స్థానిక ఎస్సై లావణ్య తెలిపారు. ఇలాంటి సాహసాలు చేయకుండా వరదలు భారీ వర్షాల కారణంగా ఎవరు కూడా బయటకు రావద్దని అవసరమైతే తప్ప ఎవరు కూడా బయటకు ప్రయాణాలు చేయకూడదని, సురక్షిత ప్రయాణం మేలు అని సూచించారు.




## ఉచితంగా లడ్డూ ప్రసాదం అందజేత

రామారెడ్డి ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో కొలువుదీరిన గణేష్ మండపాలకు సుమారు 100 కిలోల లడ్డూలను తయారు చేయించి గణేష్ మండపాల నిర్వాహకులకు గురువారం అందజేయడం జరిగింది. ఈ యొక్క లడ్డు తయారీ సుమారు 40 వేల రూపాయలతో చేయించడం జరిగిందని, అదేవిధంగా ఆ యొక్క విగ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళల అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.










## పెద్ద చెరువుకు గండి

**14 గంటల శ్రమ వృధా**

బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 28. బీబీపేట మండల కేంద్రంలో గల పెద్ద చెరువులకు భారీ వర్షాల కారణంగా భారీ నీటి ప్రవాహం రావడంతో బీబీపేట చెరువు కట్టకు గండి పడడం జరిగింది. ఇట్టి గండిని గురువారం ఉదయం 7 గంటల నుండి బిబిపేట మండల గ్రామ ప్రజలు అధికారులు పూడ్చడానికి ప్రయత్నించగా ఉదయం నుండి రాత్రి వరకు 14 గంటల శ్రమ వృధా అయిపోయింది. వాతావరణం కారణంగాను రాత్రి కావడం గాను ఇట్టి పనులు ఆపివేయడం జరిగింది ఇట్టి 14 గంటల బీబీపేట మండల వాసుల మరియు అధికారుల శ్రమ వృధా అయిపోయింది. ఈ సందర్భంగా ఎస్సై ప్రభాకర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలలో ఉన్న గ్రామాల వాసులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## భారీ వర్షాలతో కూలిన విద్యుత్ స్తంభం

**గ్రామస్తుల సహకారంతో మరమ్మత్తులు**

గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని కాయితి తండలో గురువారం రోజు భారీ వర్షాల ప్రభావం స్పష్టంగా కనిపించింది. గ్రామ మద్దెల చెరువు కట్టపై ఉన్న విద్యుత్ స్తంభం పూర్తిగా కూలిపోవడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. వెంటనే విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతులు చేపట్టారు. అదే విధంగా, మద్దెల చెరువుకు చిన్న చిన్న రంధ్రాలు ఏర్పడి నీరు కిందకు చేరుతున్న విషయం గుర్తించిన గ్రామస్తులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. జేసీబీ, ట్రాక్టర్ల సాయంతో మట్టి పొడిచి చెరువు కట్టను బలపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, తండా నాయకులు, యువకులు చురుకుగా పాల్గొన్నారు.



## వరదల బీభత్సం

**పౌల్ట్రీ ఫాం.. 5వేల కోళ్లు మృతి**

ఎల్లారెడ్డి ఆగష్టు-28(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిను ముంచెత్తిన భారీ వర్షాలు మండలంలోని తిమ్మారెడ్డి వద్ద ఉన్న పౌల్ట్రీ ఫాంలోకి వరద నీట మునిగి సుమారు 5వేల కోళ్లు మృతితో పాటు వరద ఉధృతికి ఫామ్ షెడ్, ఇల్లు కొట్టుకోపోయాయి. దాదాపు రూ. 25 లక్షల నష్టం వాటిల్లినట్టు అంచనా ప్రభుత్వం ఆదుకోవాలని యజమాని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. అకస్మాత్తుగా పోటెత్తిన వరదలకు ఒక్కసారిగా వరద నీరు పోటెత్తింది. చూస్తుండగానే ఫాం మొత్తం నీటితో నిండిపోవడంతో లోపల ఉన్న కోళ్లు బయటకు రాలేక ఊపిరాడక మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనలో తనకు దాదాపు రూ. 25లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని ఫాం యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. ఊహించని విధంగా వరద రావడంతో కోళ్లను కాపాడుకునేందుకు కూడా అవకాశం లేకుండా పోయిందని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్న ఫాం కళ్ల ముందే నాశనమైందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## నీట మునిగిన పంటను పరిశీలించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్



మద్నూర్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి. జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బిబి పటేల్ జుక్కల్ నియోజకవర్గంలో డోంగ్లి బిచ్కుంద మండలంలో నీ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా మంజీరా నదిలో నీళు రావడం మంజీరా నది బ్యాక్ వాటర్ వలన పంట పొలాల్లో నీళ్లు పారాయి నీట మునిగిన పంటను పరిశీలించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్ నష్టపోయిన పంటను వెంటనే అధికారులతో మాట్లాడడం జరిగింది పంట నష్టం కల్పించాలని అన్నారు అలాగే బీర్కూర్ బ్రిడ్జి పైన నుండి నీళ్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల అధ్యక్షులు ధనుంజయ్ పటేల్ శివ పటేల్ కాసపొవర్ హనుమంతరావు పటేల్ అజయ్ తమ్మివారు సచిన్ కొండ వార్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉన్నారు



## పునరావాస బాధితులకు ఆహారం సదుపాయాల కల్పన

**ఎంపీడీవో నాగేశ్వర్**



రామారెడ్డి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలైన వరద బాధితుల కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అందుబాటులో వైద్యం, అదేవిధంగా మంచినీటి సౌకర్యం, ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గురువారం రామరెడ్డి నుండి సదాశినగర్ వెళ్లే రహదారి వరద వృద్ధితి వలన రాకపోకలు సాయంకాలం వరకు నిలిచిపోయాయి.

ఎర్ర కుంట వాగు తెగిపోయి నిర్వాసితుల కుటుంబాలకు నివాసం మరియు భోజన వసతి కల్పించడం జరిగింది. ఇసన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.రామారెడ్డి మండల కేంద్రంలోని ఎస్సీ భవనంలో మండల కేంద్రంలో పునరావాస బాధితులకు సంబంధించిన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని మండల ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు.

# పునరావాస కేంద్రంను సందర్శించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



మద్నూర్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి. మద్నూర్ డోంగ్లీ మండలం లో నిన్నటి నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపు గ్రామాల్లో తడి హిపర్గా 200 మందిని ప్రజలను సురక్షితంగా ఉంచడానికి మద్నూర్ మండల కేంద్రం లోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వరద బాధితుల సహాయ కేంద్రానికి సిర్పూర్ గ్రామ నుండి 15 కుటుంబాల బాధితులను డోంగ్లీ తరలించారు. ఈ సందర్భంగా బాధితుల యోగక్షేమాలు తెలుసుకుని వారికి వరదలు తగ్గే వరకు వారికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ఇంకా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గత వారంలో వచ్చిన వరదల మళ్ళీ వచ్చే అవకాశాలు ఉన్నందున రెవెన్యూ, పోలీస్, అధికారులు తడి హిప్పర గ్రామంలో వరద ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురి కావొద్దు అని మద్నూర్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రముకు రావాలని అన్నారు. సబ్ కలెక్టర్ గారి వెంట తహసీల్దార్ ఎం డి ముజీబ్ ఎంపీడీఓ రాణి, మండల ఎస్ ఐ కొండా విజయ్, కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధారి అతలాకుతలం



**ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు**

గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. చెరువులు, వాగులు, కుంటలు పొంగిపొర్లడంతో రాకపోకలు దాదాపు నిలిచిపోయాయి.సర్వపూర్ వాగు ఉధృతంగా ప్రవహించడంతో బాన్సువాడ-గాంధారి రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. బూర్గుల్ వాగు బ్రిడ్జి మీద నీరు పొంగిపోవడంతో అధికారులు పరిశీలించి రాకపోకలు నిలిపివేశారు. గుజ్జుల వద్ద బ్రిడ్జి ప్రమాదకర స్థితికి చేరగా, కర్ణం గడ్డ బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయింది.మండల కేంద్రంలోని పెద్దవాగు ఉధృత ప్రవాహం కారణంగా వాగు ప్రక్కనున్న పెద్దచెరువు కిందనున్న కాలనీ నీట మునిగింది. అలాగే దుర్గా నగర్, ఎస్సీ కాలనీల్లోని ఇండ్లలోకి నీరు చేరడంతో పలు కుటుంబాలను అధికారులు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు.గురువారం ఉదయం నుండి తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీవో రాజేశ్వర్, ఎస్.ఐ ఆంజనేయులు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆకుల లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ సాయికుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యులు తానాజీ రావు, మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ తదితరులు కూడా సహకరించారు.స్థానికులు మాట్లాడుతూ 'గత 40 సంవత్సరాల్లో ఇంతటి వరదను చూడలేదు. ఈ వరదలతో గాంధారికి భారీ నష్టం జరిగింది" అని వాపోయారు.



# ఉప్పొంగుతున్న త్రివేణి సంగమం

**. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి  బోధన్ సబ్ కలెక్టర్.**



రెంజల్, ఆగష్టు 28 (ప్రజాజ్యోతి ) :  రెంజల్ మండలం కందకుర్తి  త్రివేణి సంగమం అకాల వర్షానికి అంతరాష్ట్ర బ్రిడ్జిపై ఉప్పొంగుతున్న వరద  నీటిని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి అల్పపీడనం ధోరణి  ఎరితెరిపి లేకుండా  భారీ వర్షం నీటి వరద గోదావరి నదిలో చేరి అతలాకుతలం అవుతుందని ముందస్తు సమాచారం మేరకు రిస్క్ టీం ని తెప్పించామని తెలిపారు. ఎగువ రాష్ట్రాల వర్షపు నీరు గోదావరి నదిలో కలవడంతోపాటు నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడం వలన రెండు లక్షల క్యూసెక్కుల నీటి పరివాహం  గోదావరి నదిలో చేరి పొంచి ఉన్న ప్రమాదాలను, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు రిస్క్ టీం ను అందుబాటులోకి తేవడం జరిగిందని గుర్తు చేశారు. గోదావరి నది ఒడ్డున నూతనంగా నిర్మించిన రామాలయ మందిరము జలదిగ్బంధంలో చిక్కుకున్న  మహారాజ్ ను అలాగే అతనితో పాటు ఎనిమిది మందిని రిస్క్ టీం ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారని తెలిపారు. రానున్న రెండు రోజులలో వాతావరణ శాఖ సూచన మేరకు అల్పపీడంతో అధిక వర్షాలు కురుస్తాయని ప్రజలు, రైతులు,  పశువుల కాపరులు,  మత్స్యకారులు,  గొర్ల కాపరులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గోదావరి నది పరిసర ప్రాంతాల వైపు ఎవరిని రానివ్వకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను,  పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్,  బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్,  నీల రాఘవేందర్,  గ్రామపంచాయతీ సిబ్బంది, రిస్క్ టీం,  ప్రజలు తదితరులు ఉన్నారు.

## మెండోరా గ్రామంలో కాలువ కబ్జాకు  గురైన ప్రభుత్వ భూమి పట్టించుకోని అధికారులు

బాల్కొండ ఆర్ సి ఆగస్టు 28 ప్రజా జ్యోతి   నిజామాబాద్ జిల్లా మెండోరా గ్రామంలో ప్రభుత్వ భూమి  కాల్వ కబ్జాతో ఇంట్లోకి వచ్చిన వర్షపు మురికి నీరు భయాందోళనలో కుటుంబీకులు పట్టించుకోని అధికార యంత్రాంగం  ప్రజల ప్రయోజనం కొరకు ఎస్సీ వార్డులో ఉన్న స్థలం ఇట్టి భూమి పూర్వం ఎస్సీ కులాలకు చెందిన ఇరువర్గాల వారు సమ్మతించి ఇచ్చిన భూమిని  కాలువ ద్వారా మాలకుంట నుంచి వరద నీరు పంట పొలాలను పండించేవారు అంగన్వాడీ పక్కకు ఉన్న ఇంటి వారు కాలువను కబ్జా చేసి పూడ్చివేశారు అధికారులకు 2016 నుండి 2025 వరకు దాదాపు 20 దరఖాస్తులు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు మెండోరా గ్రామం భీంగల్ మండలం ఎస్సీ  వాడలో.  జిపి రోడ్డు ఐసిడిఎస్ బిల్డింగ్స్ ఖాళీ స్థలం , మరియు కాలువ  స్థలం కబ్జా విషయం.  సప్పల గంగారం  సప్పల చంద్రకళ పై.  సెక్రెటరీలకు  సర్పంచ్ కి ఎంపీ ఓ కి  ఎంపీడీవో కి  ఎమ్మార్వో కి. సిడిపిఓ కి  తెలియపరిచిన సరైన విధానంగా స్పందించ లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం చాలా ఇబ్బందికి గురి అయ్యాం.

2016 సంవత్సరంలో  విజ్ఞాపన చేస్తే రోడ్డుకు రాతపూర్వకమైన ఎవిడెన్స్ కావాలన్నారు  ఎవిడెన్స్ ఇస్తే 2021 సంవత్సరం వరకు పల్లె ప్రగతి  గ్రామసభ జండా పలు కారణాలు చెప్పి వాయిదా వేశారు.  మరో సెక్రెటరీ 16 ,08, 2021 వారికి నోటీసు పంపించిన ఎలాంటి స్పందన చూపలేదు  మరో సెక్రెటరీ  ఆర్ డి ఓ నుండి ల్యాండ్ లేఔట్ ప్లాన్ మ్యాప్  కావాలన్నారు .  మ్యాప్  సమాచారకిస్తే. ఐసిడిఎస్ బిల్డింగ్ మ్యాప్ కావాలన్నారు ఎన్ని ఇచ్చిన నిర్లక్ష్య వైఖరి వల్ల  వీడీసీ  మరియు కుల సంఘాల జోక్యం వల్ల . పక్కదారి పట్టించారు2022 సంవత్సరంలో  ఐసీడీస్ సీడీపీఓ కి  వారి బిల్డింగ్ కాలి స్థలం గురించి కాల్వ స్థలం గురించి విన్నవించుకున్న   వారు ఇలాంటి స్పందన చూపలేదు  2023 సంవత్సరం ఎంపీవో  ఎంపీడీఓ కు వర్షాకాలంలో నా మనవి విన్నవించుకున్న ఇలాంటి సహాయం అందించలేకపోవడంతో చాలా ఇబ్బంది గురయ్యాను

మరల 2024 సంవత్సరం ఎంపీడీవోకి  మెండోరా జిపి సెక్రెటరీ కి విన్నవించుకుంటే అధికారులు పనిచేయకుండా పలు కారణాలు కొందరు వ్యక్తులు జోక్యం చేసుకొని  లే అవుట్  పి ఎల్ ఏ ఎన్  ఎమ్ ఏ పి  లో మరింత సమాచారం కావాలని అడ్డగించారు  అయినా సెక్రెటరీ  03,02, 2025 నాడు  అట్టి భూమిపై ఏమైనా పత్రాలు ఉంటే తీసుకురమ్మని సెక్రెటరీ  నోటీస్ రెండోసారి జారీ చేసిన ఇలాంటి స్పందన చూపలేదు 2025 సంవత్సరంలో ఎమ్మార్వో కి నా బాధను ఎమ్మార్వో కి  తెలియపరచి ల్యాండ్ సర్వేర్లు పంపించమని కోరగా పంపలేకపోయారు   తిరిగి 07, 04 ,2025 సమాచార హక్కు దరఖాసిస్తే సమాచారం ఇవ్వలేకపోయారు.  మరల 11, 07, 2025 ఐసిడిఎస్ వెల్ఫేర్ ఆఫీస్  పిడి కి నిజాంబాద్ లో ఐసిడిఎస్ బిల్డింగ్ స్థలం కబ్జా విషయం తెలియపరిచాను అయినా ఇలాంటి స్పందన లేదు 14, 08,2025 నాడు డిఆర్ఓ కార్యాలయం  నిజామాబాద్ కి  కాల్వ స్థలం కబ్జా విషయం దానివల్ల నీరు మా ఇంటి చుట్టు నిలవడంతో ఇబ్బంది పడుతున్న విషయం  ఐసిడిఎస్ స్థలం విషయం సమాచారాన్ని కోరాను ఇప్పుడు వర్షాల కారణంగా మాల గుట్ట వరద వర్షపు నీరు ఎంతో ఇబ్బంది పడుతు దోమలు పాములు వస్తుండడంతో  నేను ఇప్పుడు మీడియాను ఆశ్రయించడం జరిగింది ఇక నేను అధికారులు ఐసిడిఎస్ కాలేజ్ స్థలం కాల్వ స్థలం రోడ్డు స్థలం కాపాడాలని కోరుకుంటున్నాను.



## అలీసాగర్ మూడు గేట్ల ఎత్తివేత




ఎడపల్లి ఆగస్ట్ 28 (ప్రజాజ్యోతి)నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలతో పాటు ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నాయి .ఎడపల్లి మండలం తానాకలాన్ శివారులోగల ఆలీసాగర్ రిజర్వాయర్ లోకి నిజాంసాగర్ రిజర్వాయర్ ద్వారా వరద నీరు రావడంతో ఆలీసాగర్ రిజర్వాయర్ మూడు గేట్లను ఎత్తివేసి దిగువ ప్రాంతానికి విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది తెలిపారు. ఆలీసాగర్ రిజర్వాయర్ ఆయకట్టు కింద రైతుల పంట పొలాలు ఉన్నందున రైతులు వర్షాలు తగ్గుముఖం పట్టేంతవరకు తమ పంట పొలాలకు రాకూడదని ముందస్తు జాగ్రత్తగా ఉండాలని రైతులను నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది కోరారు. ఏకకాలంలో వర్షం కురవడంతో పురాతన నివాసపు ఇండ్లలో ఉండే ప్రజలు కొంతమేరకు ఇబ్బందులు పడుతున్నారు. ఎడపల్లి తహసిల్దార్ దత్తాద్రి, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో గల గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సంబంధిత శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు వాకాబ్ చేస్తున్నారు. చెరువులు నిండుకొని ఉండడం పట్ల చెరువు కింద లోతట్టు గ్రామాలు ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసినట్లయితే పురాతన నివాసపు ఇండ్లలో ఉండే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీగదులలో సౌకర్యాలు కల్పించే అవకాశాలుంటాయన్నారు.ఏది ఏమైనాపటికి గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## శిథిలావస్థకు చేరిన ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



రెంజల్, ఆగష్టు 28(ప్రజాజ్యోతి): రెంజల్ మండలం లోని పలు గ్రామాలలో గత రెండు రోజులుగా విస్తృతంగా కురుస్తున్న వర్షానికి శిథిలావస్థకు  చేరిన ఇళ్లను  బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా  మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా  ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గ్రామాలలో పురాతన పెంకుటిల్లు, గుడిసెలు, కూలి  ప్రమాదాలు సంభవించకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలలో గల్లీ, గల్లీలో తిరిగి సర్వే చేపట్టి ప్రమాదాలు పొంచి ఉన్న  ఇళ్లను  గుర్తించి ఎటువంటి అవాఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రజలను సురక్షిత ప్రాంతానికి  తరలించాలని  గ్రామపంచాయతీ  కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను సర్వే చేపట్టిన నివేదికను  బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి చేర్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని  తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దిన్,  సురేందర్ గౌడ్,ధనుంజయ్, గోసుల గంగ కృష్ణ,  సాటాపూర్ మాజీ సర్పంచ్ జావిద్,  ఖలీల్ బేగ్, రాజు,  సోక్కుల సాయిలు,  కాంగ్రెస్ పార్టీ నాయకులు,  కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్,  ప్రజలు తదితరులు ఉన్నారు.



